27న 'చలో వరంగల్' విజయవంతం చేయండి

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బడంగ్‌పేట్, ఏప్రిల్ 24:మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన 'చలో వరంగల్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 27న వరంగల్‌లో జరిగే మహాసభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయాలని, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని అర్కల కామేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, దీప్లాల్ చౌహాన్, సునీత బాల్‌రాజ్, విజయలక్ష్మి, రజాక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాల్‌రాజ్, యాదిరెడ్డి, సిద్దాల బీరప్ప, మదారి రమేష్, యాదగిరి, చారి, మోహన్, అర్జున్, జంగయ్య, సుదర్శన్, సుర్విలత శేఖర్ గౌడ్, సింగం రాజు, సాలయ్య, సాయి హాథిరాం, పవన్, జగాల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

మహిళా జైలును సందర్శించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్

మహిళా జైల్‌లో వసతులను పరిశీలిస్తున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 24: మహిళా జైల్లో ఖైదీలకు మెరుగైన వసతులతో పాటువైద్య సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయని మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. గురువారం చంచల్ గూడా మహిళా జైలును ఆమె కమిషన్ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, మహిళా జైలును కమిషన్ సభ్యులతో కలిసి సందర్శించామన్నారు. జైలులో ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, భోజన వసతులు, ములాఖత్‌లు, న్యాయ సహాయం గూర్చి జైలు సూపరింటెండెంట్ వెంకటలక్ష్మిని అడిగి తెలుసుకున్నామని వివరించారు. మహిళా ఖైదీలతో మాట్లాడి వారి బాగోగులు, కేసు వివరాలు తెలుసుకున్నామని, ఖైదీల స్వయం ఉపాధి పథకాలు, వైద్య సౌకర్యాలను వాకబు చేశామన్నారు. మహిళా జైల్లో ప్రత్యేక బ్యారక్ లో ఉన్న అఘోరీని కలిసి మాట్లాడామని, వారి ఇబ్బందులను కూడా తెలుసుకున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

ఎమ్మెల్యే దేవి రెడ్డిసుధీర్ రెడ్డి

వనస్థలిపురం, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. గురువారం హస్తినపురం డివిజన్‌లోని నందనవనంలో జెండా పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 27న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అందోజు సత్యం చారి, మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మనాయక్, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, ఆదిలక్ష్మి, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత పాల్గొన్నారు.

హస్తినాపురం డివిజన్ నందనవనంలో బీఆర్ఎస్ జెండా పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అందోజు సత్యంచారి, తదితరులు

ఆర్టీసీ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు సన్మానం

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు

హయత్ నగర్, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలను గురువారం హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత సన్మానించారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన పి. చరణ్ తేజ్ 468, ఎ.సాయి రితిక 494 ,శశాంక్ 982, మరో 15 మందిని ఆర్టీసీ అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యారంగంలోని పోటీని తట్టుకొని ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు ముందు వరుసలో ఉండడం అభినందనీయమన్నారు. హయత్‌నగర్ – 1 డిపోలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఉద్యోగులకు, వారి పిల్లలకు శాలువా కప్పి మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సహాయ రీజనల్ మేనేజర్ మాధవి, డిపో మేనేజర్ విజయ్, సహాయ మేనేజర్ లు సత్తయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, మైస నరేష్ పాల్గొన్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టాలి

హయత్‌నగర్, ఏప్రిల్ 24 : డివిజన్ పరిధిలో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ ట్రంకు లైన్ నిర్మాణ పనులు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. డివిజన్‌లోని బ్లడ్ బ్యాంక్ కాలనీ, కమర్షియల్ టాక్స్ కాలనీ మీదుగా, గ్రీన్ వుడ్ కాలనీ వరకు జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను గురువారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, జలమండలి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.

అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో ఆరాధించాలి: ఎమ్మెల్యే



పోచమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

చంపాపేట, ఏప్రిల్ 24: ప్రతి చోట నెలకొల్పుకునే గ్రామదేవతలైన పోచమ్మ అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండే విధంగా వారి ఆశీర్వాదం పొందుతారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం చంపాపేట డివిజన్ పరిధి కర్మన్ ఘాట్ లోని పోచమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ దైవారాధన చేస్తే చెడు ఆలోచనలు దరి చేరవన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, బొక్క సదానంద రెడ్డి, బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు మూడుపు రాజ్ కుమార్ రెడ్డి, ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, డివిజన్ కమిటీ మాజీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, నాయకులు శేఖర్ రెడ్డి, బొంబాయి, దేవాలయ కమిటీ సభ్యులు చీర సు ఇమ్మిడి శ్రీశైలం, ఇమ్మిడి రాములు, బెజవాడ గణేష్, సిద్దాల నరసింహ, ఇమ్మిడి జంగయ్య, చీర శివకుమార్, చీర వెంకటేష్, ఇమ్మిడి కృష్ణ, వంశీ లింగమయ్య, చీర తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూబీ వద్ద వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి: ఎమ్మెల్యే

అధికారులతో కలిసి మలక్‌పేట ఆర్‌యూబీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

మలక్ పేట, ఏప్రిల్ 24: మలక్‌పేట ఆర్‌యూబీ వద్ద వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అధికారులకు సూచించారు. గురువారం హెచ్ ఆర్ డీసీఎల్, జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, మెట్రో వాటర్ వర్క్స్‌బోర్డ్, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి ఆయన ఆర్‌యూబీని సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ అధికారులను అడిగి సమస్యను తెలుసుకున్న ఆయన, దానికి శాశ్వత పరిష్కారం చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. భారీ వర్షం కురిసినా ఆర్ యూబీ కింద నీళ్లు నిలవకుండా, వాహనాలు రాకపోకలకు అంతరాయం కలగకుండా వరద నీరు సాఫీగా వెళ్లిపోయేలా సమస్యను పరిష్కరించాలన్నారు. పక్కనే మరో కొత్త ఆర్‌యూబీ నిర్మాణం అయినప్పటికీ వర్షం కురిసిన ప్రతిసారి ఆర్ యూబీ మునగటం, వాహనాల రాకపోకలకు అంతరాయం కలగటం జరుగుతోందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, డీజీఎం హస్మత్ అలీ, హెచ్ఆర్‌డీసీ ఎల్, టౌన్ ప్లానింగ్, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగం ప్రజా ప్రయోజనాలు నేటికీ అమలు కావడం లేదు: సీఐటీయూ

మేడే ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

మన్సూరాబాద్, ఏప్రిల్ 24: భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజా ప్రయోజనాల అంశాలు నెరవేరడం లేదని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటోనగర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మే డే ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ, మే డే సందర్భంగా నాటి అమరవీరులను స్మరించుకొని పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, కార్మిక వర్గ వ్యతిరేక విధానాలు, రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. హక్కులను కాపాడుకునేందుకు కార్మిక వర్గం పోరాటాలు చేయడంతోపాటు నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కొరకు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మేడేను జయప్రదం చేసేందుకు కార్మిక వర్గం కదం తొక్కాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీహెచ్ కృష్ణయ్య, పి నర్సిరెడ్డి, వెంకటమ్మ, శ్రీదేవి, దేవి సింగ్ పాల్గొన్నారు.

ఉగ్రమూకలను తుది ముట్టించాలి

ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి

మీర్‌పేట్‌లో ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

బడంగ్‌పేట్, ఏప్రిల్ 24:మహేశ్వరం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అరకల కామేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన అమానుష ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉగ్ర దాడిలో 25 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఘటన కలచి వేసిందన్నారు. అమరులైన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఉగ్ర మూకలపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కల భూపాల్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, దీప్లాల్ చౌహాన్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, రజాక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాలరాజ్, యాదిరెడ్డి, సిద్దాల బీరప్ప, మదారి రమేష్, యాదగిరి, చారి, మోహన్, అర్జున్, జంగయ్య, సుదర్శన్, సుర్విలత శేఖర్ గౌడ్, సింగం రాజు, సాలయ్య, సాయి హాథిరాం, పవన్, జగాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తీవ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మలక్ పేట, ఏప్రిల్ 24: జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకులపై కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకొని, పలువురిని గాయపరిచిన తీవ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. పహల్గాం మృతులకు నివాళిగా మలక్‌పేట గంజ్ నుంచి అక్బర్ బాగ్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తీవ్రవాద సంస్థ లష్కరే తోయిబా, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తీవ్రవాదుల దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, దేశ సుస్థిరతను దెబ్బతీసేందుకు పాకిస్తాన్ పన్నుతున్న కుట్రలు నెరవేర బోవని ఆయన అన్నారు. తీవ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. తీవ్రవాదుల కాల్పుల్లో మరణించిన మృతులకు ఆత్మ శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు భగవంతుడు ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి తోపాటు పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, షఫీ తో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మలక్ పేటలో కొవ్వొత్తుల ర్యాలీలో ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

పాకిస్తాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు

ఆర్కేపురం, ఏప్రిల్ 24 : కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని సర్దార్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ అన్నారు. కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి నిరసిస్తూ కార్పొరేటర్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ ప్రజలు ఉగ్రవాదం, ద్వేషం భయానికి వ్యతిరేకంగా నిలబడతామని, వారి హింస , ద్వేషం కంటే మన ఐక్యత గట్టిగా ఉంటుందన్నారు. మనం కోల్పోయిన వారి జ్ఞాపకార్థం , జీవించే వారి కోసం ఆశతో ఈ ఉగ్రవాదాన్ని నిర్మూలించాలంటే మన ఐక్య మత్యమే సమాధానం కావాలి పేర్కొన్నారు.

ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి అంజన్, తదితరులు

మూసారాంబాగ్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

మలక్ పేట, ఏప్రిల్ 24: జమ్మూ, కాశ్మీర్ లోని పహల్గాంలో తీవ్రవాదుల కాల్పుల్లో మరణించిన మృతులకు నివాళిగా గురువారం సాయంత్రం శాలివాహన వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూసారాంబాగ్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మూసారాంబాగ్ భాష్యం చౌరస్తా నుంచి టీ జంక్షన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా తీవ్రవాదానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, పర్యాటకులపై పాకిస్తాన్ టెర్రరిస్టులు జరిపిన కాల్పులు పిరికి పందల చర్య అని అన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టు మిట్టాడుతున్న పాక్, భారతదేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక దేశ సుస్థిరతను దెబ్బతీసేందుకు కాల్పులకు తెగబడుతోందన్నారు. టెర్రరిస్టులకు గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, తీవ్రవాదం అనే పదాన్ని నామ రూపాలు లేకుండా చేయాలని అన్నారు. కాల్పుల్లో మరణించిన మృతులకు ఆత్మశాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంగుల వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్, పున్ రెడ్డి కృష్ణారెడ్డి, బొక్క మధుసూదన్ రెడ్డి తోపాటు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

మూసారాంబాగ్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న శాలివాహన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి

పర్యాటకులపై దాడి పిరికిపందల చర్య

ఆర్కే పురం, ఏప్రిల్ 24: పహల్గాంలో ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని సామాజిక సేవావేత్త చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దాడిని పిరికి పందల చర్యగా అభివర్ణించారు. దేశంలో విభిన్న మతాలు, కులాలు, భాషల సమూహం ఉన్నా కానీ, దేశం పైన దాడి జరిగితే దేశం మొత్తం ఏకమై సైన్యానికి నైతిక మద్దతుగా నిలుస్తుందన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ఉపేందర్ రెడ్డి, తదితరులు

పంచాయతీరాజ్ చట్టాన్ని కఠినతరం చేయాలి

ఉమాదేవి

సమావేశంలో మాట్లాడుతున్న కొత్తగూడ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి

కందుకూరు, ఏప్రిల్ 24 . గాంధీజీ కన్నా కలలను నెరవేర్చడానికి కృషి చేయాలని, అందుకోసం పంచాయతీ రాజ్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కొత్తగూడ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి తెలిపారు. గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. వర్షం నీటిని ఒడిసి పట్టాలని కోరారు. అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సొడపు శేఖర్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ మహమ్మద్ ఖదీర్, ఏఎన్ఎం అర్చన అంగన్వాడీ టీచర్ తల్లోజు సరస్వతి, ఆశా వర్కర్ చీమల అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ పసుల కాడి జ్యోతి , గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంఈడీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ ఫీజును వచ్చే నెల 2వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని తెలిపారు. రూ. 200 అపరాధ రుసుముతో 5వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

ఎంఈడీ పరీక్ష జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. inలో చూసుకోవచ్చని సూచించారు.

6వ తేదీ నుంచి బీసీఏ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల ఆరవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

బీ ఫార్మసీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీ ఫార్మసీ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్ కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీ (పీసీఏ) మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని చెప్పారు. ఈ రివాల్యుయేషన్ కు ఒక్కో పేపర్కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 28వ తేదీలోగా టీఎస్ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందగోరేందుకు ఒక్కో పేపర్ కు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 28వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఇంటలెక్చువల్ డిసేబిలిటీ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 2వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

నేటి నుంచి పీహెచ్డీ ప్రవేశ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని ఫ్యాకల్టీలలో పీహెచ్డీలలో ప్రవేశానికి నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలను శుక్రవారం నుంచి నిర్వహించనున్నట్లు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ పరీక్షలను మూడు రోజులపాటు రోజూ మూడు సెషన్లలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 9,747 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. కంప్యూటర్ బేస్ట్ గా నిర్వహిస్తున్న ఈ పరీక్షకు కేంద్రాలను హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు చేశామని వివరించారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రానికి పరీక్ష ప్రారంభమయ్యే 90 నిమిషాల ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు తమ వెబ్సైట్ లో చూసుకోవాలని స్పష్టం చేశారు.

సామ సుందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు

సామ సుందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

సైదాబాద్, ఏప్రిల్ 24: బీఆర్ఎస్ పార్టీ యాకుత్ పుర నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలను బీఆర్ఎస్ పార్టీ ఐ ఎస్ సదన్, సంతోష్‌నగర్, కుర్మ గూడ, గౌలిపుర డివిజన్ల అధ్యక్షులు మెట్టు భాస్కర్ రెడ్డి, చింతల శ్రీనివాస్, దర్శనం నర్సింగరావు, సీఎం ప్రవీణ్, గాజుల శివకుమార్, కార్తీక్ గౌడ్, తదితరులు తెలిపారు.

PUBLIC NOTICE

It is hereby inform to All Concern & General Public at Large that our client Mohd Riyaz Ahmed, S/o. Mohd Ramzan Ali, Age about 42 yrs., Occ: Pvt. Emp., R/o. Plot No. 34, Bahadurguda, Saroor Nagar, L.B. Nagar, R.R. District-500 074 had negotiated to purchase the House Property bearing Municipal No. #3-1-208, Plot No. 31, admeasuring 140.55 Sq.Yards in Sy.No. 37, 38 and 39, situated at Bahadurguda Village, Saubhagya Nagar Colony, Saroor Nagar, L.B. Nagar, R.R. District from the Legal Heirs of Late K.Shesha Chary, S/o. K.V, Navaratna i.e., 1) Smt. Rajani Navratna, W/o. K.Shesha Chary, Age about 60 Yrs., 2) Smt. Mohini Kuntamukkala, W/o. K.Hemanth, D/o. Late K.Shesha Chary, 3) Smt. Ragini Kulkarni, W/o. Rakesh Kulkarni, D/o. Late K.Shesha Chary & 4) Smt. Rohini Vedula, W/o. V.N. Rama Krishna, D/o. Late K.Shesha Chary, all 1 to 4 are R/o. 3-1-208, Plot No. 31, in Sy.No. 37, 38 and 39, Bahadurguda Village, Saubhagya Nagar Colony, Saroor Nagar, L.B. Nagar, R.R. District and the said property was purchased by Late K.Shesha Chary through a Registered Sale Deed vide Document No. 413 of 1999, Registered before S.R.O. Saroornagar.

In this instance, i.e., my client being referred above mention House Property, in this regards, if any one has any claims, objections, disputes kindly contact the undersigned within 7 days from the date of this Public Notice along with their claim, with material papers, personally or through their pleader, after the laps of stipulated time period, no claims shall be entertained and will be treated as Null and Void and ours client is at liberty to proceed with Registration of Sale Deed with respect to the above said property with the Legal Heirs of Late K.Shesha Chary.

D.SUSHEEL SINGH, JALEELAHMED, D.NAVNEET SINGH, Associates & Advocates
Office: #14-10-16, Chowraha Jinsi, Lower Dhoolpet, Hyderabad-12, **Mobile: +91-9391017216.**